# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

బుధవారం 20 డిసెంబర్ 2023 | WEDNESDAY, DECEMBER 20, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 8 PAGES


భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భూదాన్ పోచంపల్లిలో పర్యటించనున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్ వచ్చిన ఆమె బుధవారం పోచంపల్లికి రానున్నారు. పోచంపల్లి టై అండ్ డై, ఇక్కత్ చీరెలను తయారీని పరిశీలించనున్నారు. వివిధ అవార్డు గ్రహీతలు, నేత కార్మికులతో ప్రత్యేకంగా మాట్లాడనున్నారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వారం రోజులుగా ఏర్పాట్లలో తలమునకలైన కలెక్టర్ హన్మంతు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోచంపల్లి పట్టణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

*–యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ)*



# నేడు పోచంపల్లికి రాష్ట్రపతి ముర్ము

- టై అండ్ డై, ఇక్కత్ చీరెల తయారీ పరిశీలన
- వినోబా బావే భవనం, టూరిజం సెంటర్ సందర్శన
- చేనేత వృత్తి, చీరె తయారీ విధానం, కార్మికుల స్థితిగతులపై ఆరా
- బాలాజీ ఫంక్షన్ హాల్‌లో వేదిక ఏర్పాటు
- ఎంపిక చేసిన అవార్డు గ్రహీతలతో ముఖాముఖి
- తెలంగాణ ఔన్నత్యం ప్రతిబింబించేలా ప్రదర్శనలు
- వివిధ రకాల చేనేత చీరెల స్టాళ్ల ఏర్పాటు
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- పోలీసుల ఆధీనంలో పోచంపల్లి పట్టణం



రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో పోచంపల్లిలో ముస్తాబవుతున్న వేదిక

ప్రతి సంవత్సరం రాష్ట్రపతికి హైదరాబాద్‌లో శీతాకాలపు విడిది ఉంటుంది. ఈ ఏడాది కూడా రాష్ట్రపతి ముర్ము ఈ నెల 18న హైదరాబాద్ రుకున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని భూదాన్ పోచంపల్లిని ఆమె సందర్శించ నున్నారు. బుధవారం ఉదయం 11.10 నుంచి మధ్యాహ్నం 12.10గం టల మధ్య పర్యటన కొనసాగుతుందని అధికారులు చెబుతున్నారు. సుమారు గంటపాటు పట్టణంలో గడుపనున్నారు. బుధవారం బేగం పేట విమానశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పోచంపల్లికి రాష్ట్రపతి చేరుకుంటారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలుకనున్నారు. అక్కడి నుంచి రాష్ట్రపతి భారీ కాన్వాయ్‌తో పట్టణంలోని టూరిజం సెంటర్, ఆచార్య వినోబాబావే భవనానికి వెళ్తారు. భూదాన ఉద్యమకారులైన వినోబాబావే, వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహాలకు నివాళులర్పిస్తారు. అనంతరం వినోబాబావే భవనంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శిస్తారు.

## ఎంపిక చేసిన వారికే అనుమతి..

ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన శ్రీరంజన్ సిల్క్ సెంటర్‌ను రాష్ట్రపతి సందర్శిస్తారు. ఇందులోనే దారం తయారీ నుంచి వస్త్రం

మిగతా 8లో...



జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

# జిల్లా యూనిట్‌గా పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖలు ఉండాలి

- జడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల పరిధి జిల్లా యూనిట్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి సూచించారు. మంగళవారం జడ్పీ హాల్‌లో ఆయన అధ్యక్షతన నిర్వహించి జిల్లా సర్వ సభ్య సమావేశంలో మాట్లాడారు. మండల పరిషత్ సమావేశాలకు అధికారులు అందరూ తప్పకుండా హాజరు కావాలని, తద్వారా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామాల్లో కుల సంఘ భవనాల నిర్మాణాల కోసం ఎన్నికల ముందు ప్రొసీడింగ్‌లు ఇచ్చారని, అసలు ఇప్పుడు అవి ఉన్నట్టా..? లేనట్టా..? స్పష్టం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. అడ్డగోలుగా ప్రొసీడింగ్‌లు ఇచ్చారని, వీటిపై సమీక్ష జరుపాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సైతం విజ్ఞప్తి చేశారు. పాత ప్రొసీడింగ్‌లు కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. నియోజకర్గంలో వంతెనల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయని, అసలు నిధులు ఉన్నాయో, లేదో చెప్పాలన్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో సమావేశాన్ని ఒంటి

మిగతా 6లో...

# ప్రభుత్వ విద్యార్థులకు రవాణా చార్జీలు

- బస్సు సౌకర్యం లేని ప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే పిల్లలకు ఊరట
- అర్హుల వివరాలు అందజేసిన విద్యాశాఖ
- ఉమ్మడి జిల్లాలో 3,523 మంది విద్యార్థులకు లబ్ధి

గ్రామాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు రవాణా భత్యాన్ని ప్రభుత్వం - విద్యాశాఖ అందిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంత మంది అర్హులు ఉన్నారో జిల్లా యంత్రాంగం లెక్క తేల్చి రాష్ట్ర విద్యాశాఖకు సమగ్రశిక్ష ద్వారా అందజేసింది. అలా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,523 మంది విద్యార్థులకు ఊరట లభించనున్నది. ఈ నిధులను విద్యార్థుల వ్యక్తిగత ఖాతాల్లోకి నేరుగా జమ కానున్నాయి. 2023-24 విద్యా సంవత్సరం ప్రణాళికలను సైతం అధికారులు సిద్ధం చేసి సమర్పించారు.

*– రామగిరి, డిసెంబర్ 19*

3లో..




# సిల్క్ సిటీ.. మన పోచంపల్లి

## మగువలు మెచ్చే పట్టు చీరెలకు కేరాఫ్

## నిజాం కాలం నుంచే దేశ, విదేశాలకు ఎగుమతి

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 19 : ఒకప్పుడు అరబ్ దేశాలకు తేలియా రుమాళ్లు, గాజులు, పూసలను ఎగుమతి చేసిన హస్త కళా గ్రామం పోచంపల్లి. అదే ఇప్పుడు చేనేతలో కాటన్, పట్టు, సీకో వస్త్రాలకు పేరుగాంచింది. పోచంపల్లిని ప్రేమగా సిల్క్ సిటీ పిలుచుకుంటారు. నిజాం కాలంలోనే చెట్లు, పూల నుంచి తీసిన సహజమైన రంగులతో ఇక్కడి చేనేత కార్మికులు రుమాళ్లు తయారు చేసేవారు. వాటిని అరబ్ దేశాలకు ఎగుమతి చేసేవారు. అరవై ఏండ్ల కిందటే టై అండ్ డై పద్ధతిలో మగ్గాల

మిగతా 8లో...